

సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - పోడూరు

సర్దుబాటు ఛార్జీల విధానం రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో పెనుమదం విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎలక్ట్రికల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందుతుంటే మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు పెట్టాలని, ట్రూఅప్ ఛార్జీలు అంటూ ప్రజలపై మరింత భారం వేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉప సంహరించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

సబ్సిడీ టమోటా ఎక్కడ..!

ప్రభుత్వం చెబుతున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోయింది. బహిరంగ మార్కెట్లో కూరగాయల ధరలు సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. టమోటా కిలో రూ.వంద దాటడంతో రైతుబజార్లలో సబ్సిడీపై ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా జిల్లాలో ఎక్కడా అమలుకాని దుస్థితి నెలకొంది. అల్లంతోపాటు మిగిలిన కూరగాయలు, పప్పుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజానీకం విలవిల్లాడిపోతున్నారు. రేషన్ దుకాణాల్లో అందించే కందిపప్పు, పంచదార కూడా ఈ నెల ఎగనామం పెట్టడంతో జనం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.



- పక్క జిల్లాలో ఇస్తున్నా, జిల్లాలో అమలుకాని దుస్థితి
- మార్కెట్లో మండిపోతున్న కూరగాయల ధరలు
- అల్లం కిలో రూ.250కుపైనే
- చిక్కుడు, బీన్స్, పచ్చిమిర్చి ధరలన్నీ అందనంత ఎత్తుకి
- కూరగాయలు కొనాలంటే జనం హడల్
- చుక్కల్లో పప్పుల ధరలు
- రేషన్ కోటాలో కానరాని కందిపప్పు, పంచదార

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూరగాయల ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకి ఎగబాకాయి. దానికి సరిపడా కొనుగోలు చేయలేని ఖర్చయ్యే దుస్థితి నెలకొంది. జనాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోని దుస్థితి నెలకొంది. ముఖ్యంగా టమోటా ధర రైతుబజార్లలో కిలో రూ.98 పలుకుతుండగా బహి రంగ మార్కెట్లో రూ.వందకుపైనే పలుకుతున్న పరిస్థితి ఉంది. రైతుబజార్లలో కిలో రూ.50కు టమోటా అందిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా జిల్లాలో ఎక్కడా అమలుకాని పరిస్థితి నెలకొంది. పక్కజిల్లాల్లో సబ్సిడీపై ఇస్తున్నా జిల్లాలో అమలు కాకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు జిల్లాలో నాలుగు రైతుబజార్లు, పశ్చిమగోదావరి జిల్లాలో మూడు రైతుబజార్లలోనూ సబ్సిడీ ధరపై టమోటా అందించని దుస్థితి నెలకొంది. దీంతో టమోటా కొనుగోలు చేయాలంటేనే జనం భయపడే పరిస్థితి నెలకొంది. టమోటా ఒక్కటే కాకుండా అనేక కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి. అల్లం కిలో రూ.250 పలుకుతోంది. దీంతో అల్లం కొనుగోలు చేయడమే జనం మానేసిన పరిస్థితి ఉంది. కూరల్లో నిత్యం ఉపయోగించే పచ్చిమిర్చి ధర రైతుబజార్లలో కిలో రూ.90 పలుకుతుండగా బహిరంగ మార్కెట్లో కిలో రూ.వందకుపైనే అమ్ముతున్న పరిస్థితి ఉంది. చిక్కుడుకాయలు ధర కిలో రూ.94కు చేరింది. బీన్స్ కిలో రూ.120, బీరకాయ కిలో రూ.50, కాకర కిలో రూ.64, క్యారెట్ కిలో రూ.44 ఇలా ప్రతి కూరగాయ ధర భారీగా పెరిగిన పరిస్థితి నెలకొంది. మొన్నటి వరకూ నలుగురు సభ్యులున్న కుటుంబానికి వారానికి రూ.500 సంత ఖర్చు అయితే ఇప్పుడు రూ.వెయ్యి ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. కూర ఎక్కువగా తినాలని, విటమిన్స్, ప్రొటీన్స్ వస్తాయని వైద్యులు చెబుతారు. పెరిగిన ధరలతో పావు కిలో కొనుగోలు చేసి ఇంటిల్లపాది తినాల్సిన దుస్థితి దాపురించింది. దీంతో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ధరలను అదుపు చేయాల్సిన ప్రభుత్వం తమకు ఏమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తోంది. దీంతో సామాన్య ప్రజానీకానికి ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

రైతుబజార్లలో పలు కూరగాయల ధరలు..

(కిలో-రూపాయల్లో)

టమోటా	98
పచ్చిమిర్చి	90
చిక్కుడుకాయలు	94
బీన్స్	120
అల్లం	250
బీరకాయ	50
కాకర	64
చామదుంప	44
క్యారెట్	44
బీట్‌రూట్	40

పప్పుల ధరలు (కిలో-రూపాయల్లో)

కందిపప్పు	138
మినపప్పు	112
పెసరపప్పు	115
శనగపప్పు	72
సన్‌ఫ్లవర్ నూనె	174
పామాయిల్	92
పంచదార	41

పప్పులు, నూనెల ధరలు ఆకాశంలోనే..

కూరగాయల ధరలు ఆకాశాన్నంటడంతో పప్పులు కొనుగోలు చేయాలన్నా వీలుకాని పరిస్థితి నెలకొంది. పప్పుల ధరలు చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏ పప్పు కొనుగోలు చేయాలన్నా కిలో రూ.వందకు పైగానే పలుకుతోంది. బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు రూ.138 వరకూ పలుకుతుండగా, మినపప్పు రూ.112, పెసరపప్పు రూ.115, శనగపప్పు రూ.72, సన్‌ఫ్లవర్ నూనె కిలో రూ.174, పామాయిల్ రూ.92, పంచదార కిలో రూ.42 వరకూ పలుకుతున్నాయి. దీంతో అటు కూరగాయలు కొనలేక, ఇటు పప్పులు కొనలేక సామాన్య ప్రజానీకం అర్థాకలితో గడపాల్సి వస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రతినెలా రేషన్ వాహనాల్లో అందించే కందిపప్పు, పంచదార సైతం ఈ నెల అందించకుండా ఎగనామం పెట్టింది. దీంతో సామాన్యులు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయలేక విలవిల్లాడుతున్నారు.

టమోటాపై సబ్సిడీ ధర ఇంకా జిల్లాలో అమలు కాలేదు

మహేంద్రనాథ్, మార్కెటింగ్‌శాఖ ఏడి, ఏలూరు జిల్లా

జిల్లాలోని రైతుబజార్లలో ఇంకా టమోటాకు సబ్సిడీ ధర అమలు కాలేదు. రెండు, మూడు రోజుల్లో అమలయ్యే అవకాశం ఉంది. ఏలూరు జిల్లాలో నాలుగు రైతుబజార్లు ఉన్నాయి.

కూరగాయలు కొనాలంటేనే భయమేస్తోంది

పి.వరలక్ష్మి, గృహిణి, ఏలూరు

వారానికి సరిపడా కూరగాయలు కొనాలంటేనే భయమేస్తోంది. గతంలో ప్రతివారం కిలో టమోటా తీసుకునేవాళ్లం. కిలో టమోటా ధర రూ.రైతుబజార్లలో 98 వరకూ ఉండటంతో పావుకిలో మాత్రమే కొనుగోలు చేయాల్సి వచ్చింది. అల్లం ధర కిలో రూ.250 పలకడంతో ఇక మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. టమోటాకు సబ్సిడీ ధర అమలు చేయడంతోపాటు కూరగాయల ధరలను ప్రభుత్వం అదుపుచేయాలి. లేకపోతే సామాన్యులం ఎలా బతకాలి.

పచ్చడి, మజ్జిగతోనే రోజులు గడపాల్సి వస్తోంది

ఎం.సత్యవతి, గృహిణి, నిడమర్రు మండలం

కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ముఖ్యంగా నిత్యం వంటల్లో వాడే టమోటా, పచ్చిమిర్చి, అల్లం వంటి ధరలు కిలో రూ.వందకుపైనే పలుకుతున్నాయి. వారానికి సరిపడా కూరగాయలన్నీ కొనుగోలు చేయాలంటే రూ.వెయ్యి ఖర్చయ్యే పరిస్థితి ఏర్పడింది. దీంతో పచ్చడి, మజ్జిగతోనే రోజులు గడపాల్సి వస్తోంది.



కాటేసిన కంచె..!

విద్యుదాఘాతంతో ఇద్దరు మత్స్యకారులు మృతి

ప్రజాశక్తి - మొగల్తూరు

చేపల వేట కోసం బయల్దేరిన ఆ బడుగు జీవుల ప్రయాణం అర్థాంతరంగా ముగిసింది. నేల జారుతుందని ఊతానికి పట్టుకున్న కంచెకు విద్యుత్ సరఫరా కావడంతో ఆ ఇద్దరు మత్స్యకారుల ప్రాణాలు గాలిలో కలిశాయి. మండలంలోని పేరుపాలెం సౌత్ పంచాయతీ పరిధి మోళ్లపర్రులో గురువారం ఉదయం జరిగిన ఈ ఘటన ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం నింపింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.



వెంకటేశ్వర్లు



నాగరాజు

గ్రామానికి చెందిన తిరుమాని వెంకటేశ్వర్లు (59), బంధన నాగరాజు (56) గురువారం తెల్లవారుజామున గ్రామ సమీపంలోని ఉప్పుటేరులో చేపల వేటకు బయల్దేరారు. ఉప్పుటేరుకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో ఆక్వా చెరువుల గట్టుపై నుంచి నడిచి వెళుతున్నారు. తెల్లవారుజామున కురిసిన వర్షానికి గట్టు బురదగా మారి కాళ్లు జారిపోవడంతో చెరువు చుట్టూ వేసిన కంచెను చేతులతో పట్టుకున్నారు. ఆ కంచెకు పెట్టిన తీగల నుంచి విద్యుత్ సరఫరా అయ్యి ఇరువురు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు కుమారులు ఉండగా, నాగరాజుకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ యజమానులు మృతి చెందడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

ప్రభుత్వపరంగా ఆదుకుంటాం చీఫ్‌విప్ ప్రసాద్ రాజు

సంఘటనా స్థలాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్‌రాజు సందర్శించి, మృతదేహాలను పరిశీలించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు అంద్రరాజు చల్లారావు, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ, ఉప సర్పంచి పోతుల రమేష్, రేవు రాంబాబు, తిరుమాని లక్ష్మీనరసింహం, వైసిపి నేతలు మృతుల కుటుంబాలను పరామర్శించారు. అలాగే టిడిపికి చెందిని మాజీ ఎంఎల్‌ఎ బండారు మాధవనాయుడు, నేతలు పటేల్ రాజానాయుడు, అంద్రరాజు రామన్న, జనసేన నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. నరసాపురం డిఎస్‌పి కె.రవిమనోహరాచారి, సిఐ శ్రీనివాస్‌యాదవ్ తదితరులు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యుసిసి ఉపసంహరించుకోవాలి

గరగపర్రు దళితుల ర్యాలీ

ప్రజాశక్తి - భీమవరం రూరల్



నినదిస్తున్న గరగపర్రు దళితులు

దేశంలో అంతర్గత కలహాలు రేపే ఉమ్మడి పౌరస్మృతిని (యుసిసి) రూపొందించే యోచనను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని గరగపర్రు దళితులు డిమాండ్ చేశారు. యుసిసి లౌకికతత్వానికి వ్యతిరేకమని, గరగపర్రు సాంఘిక బహిష్కరణ గురైన బాధితులకు జిఒ నెం.95 ప్రకారం అదనపు నష్టపరిహారం, రెండెకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తొలుత గరగపర్రు దళితులు ప్రభుత్వాసుపత్రి నుండి ర్యాలీ ప్రారంభించారు. ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయ ఎఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ (ఎఐసివైఎ), గరగపర్రు బాధిత దళితుల నాయకుడు అద్దంకి సురేష్‌కుమార్ మాట్లాడుతూ అందరి ఆమోదంతోనే యుసిసి రూపొందించాలని ఆనాడే అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. నేటి పాలకులు క్రైస్తవ, ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ దేశంలో అలజడి సృష్టిస్తున్నారన్నారు. యుసిసి దేశంలో అంతర్గత కలహాలకు కారణమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యుసిసికి వ్యతిరేకంగా లక్ష సంతకాలు సేకరించి భారత్ లా కమిషన్‌కు ఢిల్లీలో సమర్పించనున్నట్లు సురేష్ తెలిపారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 14, 15 ప్రకారం సమానత్వం అనేది లేకుండాపోయిందని, ఆర్టికల్ 25 నుండి 29 వరకు చెప్పిన సెక్యులర్ వ్యవస్థ దేశంలో కొనసాగడం లేదడావేదన వ్యక్తం చేశారు. ఐక్య జాతీయ వ్యవస్థాపకులు డాక్టర్ గొల్లమూడి రాజసుందర్‌బాబు పిలుపుమేరకు తాము ఈ ర్యాలీ చేపట్టినట్లు సురేష్ తెలిపారు. గరగపర్రు బాధితులకు ఎస్‌సి, ఎస్‌టి చట్టం ప్రకారం రావాల్సిన వ్యవసాయ భూములు, నష్టపరిహారాలు ఇవ్వకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమానికి కర్తాక ఏసు, యోహాను, పేతురు రమేష్ నాయకత్వం వహించారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో గరగపర్రు దళితులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

2200 ధ్రువపత్రాలకు సర్వీస్ రిక్వెస్ట్

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

జిల్లాలోనే కొప్పర్రులో అత్యధికంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 2200 ధ్రువపత్రాల కోసం సర్వీస్ రిక్వెస్ట్ వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం పట్టణం కోవెల గుడి వద్ద ఉన్న 3వ సచివాలయం, వీవర్స్‌కాలనీ సచివాలయం, మండలంలో కొప్పర్రు-1, కొప్పర్రు-2 గ్రామ సచివాలయాల వద్ద జరిగిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొప్పర్రులో అత్యధికంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 2200 ధ్రువపత్రాల కోసం సర్వీస్ రిక్వెస్ట్ వచ్చిందని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా వాలంటీర్లు కీలకపాత్ర వహిస్తున్నారని, జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు వారి పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు ఏం అవసరమో తెలుసుకొని అనుగుణంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం ద్వారా మీ కుటుంబానికి మేలు జరిగిందని భావిస్తేనే ఈ ప్రభుత్వాన్ని ఆదరించండని ధైర్యంగా చెప్పగలుగుతున్నామంటే అది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పరిపాలనా విధానమేనని తెలిపారు. గతంలో సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. ప్రభుత్వమే ఇంటింటికీ అధికారులను, వాలంటీర్లను పంపించి ఏ కుటుంబమైనా అర్హత ఉండి ఇంకా సంక్షేమ పథకాలు పొందని వారిని గుర్తించి వారికి ఉచితంగా 11 ప్రభుత్వ దరఖాస్తులు అందించడం జరుగుతుందని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో జగనన్న సంపూర్ణ భూహక్కు పథకం ధ్రువపత్రాలు, ఇళ్ల పట్టాలు, కుల ధ్రువీకరణ తదితర పత్రాలను లబ్ధిదారులకు ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, జెడ్‌పిటిసి బొక్క రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ శివప్రసాద్ యాదవ్, దొంగ మురళీకృష్ణ పాల్గొన్నారు.



ధ్రువపత్రాలు అందిస్తున్న ప్రసాదరాజు

పెనుమంట్రలో వర్షం

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలో గురువారం తెల్లవారుజాము వరకు మోస్తరు వర్షం కురిసింది. దీంతో పలు పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం కారణంగా ఆలమూరు హైస్కూల్ ఆవరణలో వర్షపు నీరు నిలవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్యను సర్పంచి మేడపరెడ్డి వెంకటరమణను వివరణ కోరగా ఈ అంశం తన దృష్టిలో ఉందని, హైస్కూల్ ఆవరణ మెరకకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పంట పొలాలకు సాగునీరందించండి

ఎంఎల్‌ఎ వద్ద నెగ్గిపూడి రైతుల ఆవేదన

ప్రజాశక్తి - పెనుమంట్ర

కాల్వలకు సాగునీరు విడుదల చేసి నెల రోజులైనా ఇప్పటికీ తమ పంట పొలాలకు సాగునీరు అందడం లేదని నెగ్గిపూడి రైతులు ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు దృష్టికి తీసుకెళ్లారు. గురువారం వెలగలేరు, నెగ్గిపూడి గ్రామ సచివాలయాల వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంఎల్‌ఎ విచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మార్టేరు నుండి జగన్నాథపురం చెందిన ఆయకట్టు సుమారు 40 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందటం లేదని ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి కారణం ఏమిటని మార్టేరు ఇరిగేషన్ సెక్షన్ ఎఇ జయకర్ జాన్సన్‌ను ఎంఎల్‌ఎ ప్రశ్నించారు. లెవెల్ పెంచాల్సి ఉందని, వెంటనే లెవెల్ పెంచే ఏర్పాటు చేస్తామని ఎఇ సమాధానమిచ్చారు. వెలగలేరులో జరిగిన కార్యక్రమంలో రుడా ఛైర్మన్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ గాంధీ కలలుగన్న రాజ్యాన్ని జగనన్న తీసుకొచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మామిడిశెట్టి ధనలక్ష్మి, కొవ్వూరి మధువాణి, రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, ఎంపిపి కర్రి వెంకటనారాయణరెడ్డి (వాసురెడ్డి), ఎఎంసి ఛైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), జెడ్‌పిటిసి కర్రి గౌరీసుభాషిణి, ఎంపిటిసి కర్రి లక్ష్మి, తహశీల్దార్ దండు అశోక్‌వర్మ, ఎంపిడిఒ వి.పూర్ణబాబ్జి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. ప్రజలకు సుభిక్ష

- 11 రకాల సేవలు అమలు
- అందుబాటులో మరో 10 రకాల సేవలు
- 92 శాతం కౌలురైతులకు గుర్తింపు కార్డులు జారీ
- జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి
- ప్రజాశక్తితో భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు



ప్రజాశక్తి - భీమవరం

సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థతో ప్రజలకు ఇంటి వద్దకే సేవలందించడం జరుగుతుందని, ప్రజలకు మరిన్ని సేవలందించాలని ముఖ్యోద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమాన్ని డివిజన్‌లో విజయవంతంగా నిర్వహిస్తున్నామని జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి, భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం అమలు, సాధిస్తున్న ప్రగతి, రెండో దశ రీసర్వే పనులు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన వివరించారు.

విజయవంతంగా జగనన్న సురక్ష

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని భీమవరం డివిజన్‌లో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు దాసి రాజు చెప్పారు. మరిన్ని సేవలు ప్రజలకు చేరువ చేసేందుకే జగనన్న సురక్ష చేపట్టామన్నారు. భీమవరం డివిజన్లో ఏడు మండలాలు, రెండు మున్సిపాల్టీలు ఉన్నాయన్నారు. ప్రతి మండలంలో రోజుకు రెండు చోట్ల చొప్పున వారంలో మంగళ, గురు, శనివారాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలు అందించడంతోపాటు మరో 10 రకాల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 60 వేల మందికి వివిధ రకాల సేవలు అందించడంతోపాటు లబ్ధి చేకూర్చామన్నారు. వాలంటీర్లకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రజలకు కావాల్సిన సేవలకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకుని వాటికి అవసరమైన పత్రాలు తీసుకుని వాటిని జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించే రోజున అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కుల ధ్రువీకరణ, ఆదాయం, రేషన్ కార్డులో చేర్పులు మార్పులు, వన్‌బి అడంగల్, ఆధార్ మ్యాపింగ్, జనన మరణ ధ్రువపత్రాల జారీ వంటి సేవలను జగనన్న సురక్షలో ఉచితంగా అందిస్తున్నామన్నారు.

వేగవంతంగా రెండో దశ రీసర్వే పనులు

జిల్లాలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో చేపట్టిన భూముల రీసర్వేలో భాగంగా ఫేజ్-2 ముమ్మరంగా సాగుతోందని చెప్పారు. 12 మండలాల్లోని 93 గ్రామాల్లో ఫేజ్-2 సర్వే చేపట్టగా 93 గ్రామాల్లో డ్రోన్ ఫ్లై, ఆర్థోరెక్టిఫైడ్ ఇమేజస్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. సర్వే ఆఫ్ ఇండియా నుంచి ఫొటోలు కూడా రావడంతో భూములను వేగంగా సర్వే చేస్తున్నామన్నారు. జిల్లాలో 1,18,950 ఎకరాల సర్వేకు చర్యలు తీసుకున్నామన్నారు. దీనిలో ప్రయివేటు భూమి 1.15 లక్షల ఎకరాలుండగా, ప్రభుత్వ భూమి 3,950 ఎకరాలు సర్వే నిర్వహించనున్నామన్నారు. కొన్ని ప్రాంతాల్లో రీసర్వే పూర్తి చేసి సుమారు 66,527 మంది రైతులకు భూహక్కు పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఫేజ్-1లో 16 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 6,187 మంది రైతులకు 5,656 జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పత్రాలను అందించామని చెప్పారు. డివిజన్‌లో మొదటి విడత నాలుగు గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామన్నారు. రెండో విడత రీసర్వే అన్ని గ్రామాల్లో చేపట్టినట్లు తెలిపారు. భూముల సర్వే పనులకు సంబంధించి ఆధునిక పరికరాలైన డ్రోన్, రోవర్ వంటి ఆధునిక పరికరాలు ఉపయోగిస్తున్నారని చెప్పారు.

విస్తృతంగా రెవెన్యూ సేవలు

ప్రజలకు రెవెన్యూ సేవలు విస్తృతంగా అందిస్తున్నామని చెప్పారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టాదార్ పాస్‌పుస్తకం జారీ, మ్యూటేషన్ నిర్ణీత సమయంలో జారీ చేస్తున్నామన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు చెన్నయ్ నుంచి రావడంతో కొంత ఆలస్యం ఏర్పడుతుందని చెప్పారు. పట్టాదారు పాస్‌పుస్తకం రాకపోయినా ఆన్‌లైన్లో భూయజమాని పేరు కనిపిస్తే రుణాలు మంజూరులో ఎటువంటి ఇబ్బందీ ఉండదన్నారు.

92 శాతం మంది కౌలురైతులకు గుర్తింపు కార్డులు జారీ

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించేందుకు 17,410 కార్డులు లక్ష్యంగా తీసుకున్నామని, ఇప్పటికే 15,992 మందికి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించామన్నారు. గణపవరం 105 శాతం, పాలకోడేరు, భీమవరం 90 శాతం గుర్తింపు కార్డులు జారీ చేసి ముందువరుసలో ఉన్నాయన్నారు. డివిజన్లో 92 శాతం కౌలురైతులకు గుర్తింపు కార్డులు అందిచామన్నారు. ఎక్కడైనా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించడంలో సమస్యలు తలెత్తితే స్థానిక రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖాధికారులు సంయుక్తంగా పరిష్కరించేందుకు అన్నివిధాలా చర్యలు తీసుకున్నామన్నారు.

జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకునేలా మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. కాలనీలో విద్యుత్ సౌకర్యం, రహదారుల నిర్మాణం, డ్రెయినేజీ వంటి వసతులను పూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం శరవేగంగా గృహనిర్మాణాలు సాగుతున్నాయన్నారు. ఉండి మండలం మహాదేవపట్నం, విస్సాకోడేరు పైపులచెరువు లేఅవుట్ల పూడిక పనులు చేపట్టాల్సి ఉందని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకున్నామని అన్నారు..

బలుసులమ్మకు మంత్రి సారె సమర్పణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

గరగర నృత్యాలు, కోలాటం, డప్పులు, డోలు సన్నాయి వాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు ఇంటి నుంచి బలుసులమ్మ అమ్మవారి ఆలయానికి ఆషాడ మాసం సారెను గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ సిబ్బంది, ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఉప ముఖ్యమంత్రి దంపతులకు ఘన స్వాగతం పలికారు. దంపతులు అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేయగా, దేవాదాయ శాఖ అధికారులు ఉప ముఖ్యమంత్రి దంపతులకు శాలువా కప్పి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. ధర్మప్రచారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆషాడ మాసంలో అమ్మవార్లకు సారె సమర్పిస్తున్నామని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి బలుసులమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ అమ్మవార్లకు ఎంతో ఇష్టమైన ఆషాడమాసం రోజున అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజ, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మండలంలోని కుంచనపల్లి గ్రామంలో పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి గురువారం జగనన్న కాలనీ 146 ఇళ్లు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అదే లే అవుట్‌లో పూర్తయిన రెండు గృహాలను ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కుంచనపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సొంత ఇంటి కలను నిజం చేసి గుడిసెలు లేని రాష్ట్రంగా చేసేందుకు జగన్ మోహన్ రెడ్డి మహాయజ్ఞం చేస్తున్నారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జగనన్న లే అవుట్‌లో ప్రతిరోజూ ప్రగతి కనబడాలన్నారు. లబ్ధిదారుల మనోభావాలకు అనుగుణంగా గృహ నిర్మాణాలు జరగాలన్నారు. లే అవుట్లలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. టిడ్కో గృహాలకు ఎదురుగా ఉన్న జగనన్న లే అవుట్, కెఎస్‌ఎన్ లే అవుట్‌లకు వేల్కమ్ ఆర్చిలకు ఉప ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. జిల్లా స్థాయిలో తాడేపల్లిగూడెంలో 72 శాతం గృహ నిర్మాణాలు గ్రౌండింగ్ అయ్యి మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న డిఇఇ ప్రసాద్‌ను, వారి సిబ్బందిని ఉప ముఖ్య మంత్రి, జిల్లా కలెక్టరు అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ, పురపాలక సంఘం కమిషనరు డాక్టర్ శ్యాముల్, తహశీల్దార్ వై.దుర్గాకిషోర్, ఇఇ మురళీకృష్ణ, డిఇఇ ప్రసాద్, స్థానిక నాయకులు, గృహ నిర్మాణ, రెవెన్యూ, పురపాలక సంఘం సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి బాధితులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు మానవత శాఖ ఆధ్వర్యంలో హెచ్‌ఐవి బాధిత పిల్లలకు ప్రతినెలా పౌష్టికాహార సరుకులు పంపిణీ చేశారు. ఈ క్రమంలో గురువారం కొత్తపేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ దరిశి శ్రీనివాసరావు గుప్త ఆర్థిక సహకారం అందించారు. మానవత డైరెక్టర్స్ బోర్డు కన్వీనర్ ముత్యాల రామారావు, అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ధనాని సూర్యప్రకాష్, కార్యదర్శి డాక్టర్ పిఎస్.ప్రతాప్‌రాజు, కోశాధికారి మద్దాల వాసు, పాజిటివ్ పీపుల్ సొసైటీ తరపున శేషారాజ్యం పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఆచంట

భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సోదరి విమలా రెడ్డి అన్నారు. గోదావరి పర్యావరణ పరిరక్షణ సమితి సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కొడమంచిలి గ్రామంలోని ఎలిమ్ చర్చి ప్రాంగణంలో గురువారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విమలారెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోదరుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన సతీమణి వైఎస్.జయరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విమలారెడ్డి, జయరెడ్డి మాట్లాడుతూ మొక్కలను పెంచడం ద్వారా ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే విధంగా ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణలో భాగస్వామ్యం కావడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని గోదావరి పర్యావరణ పరిరక్షణ సేవ సమితి సంస్థకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలిమ్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ టిఎస్‌ఆర్.ప్రసాద్‌రెడ్డి, మేడపాటి ఇంద్రావతి, పాస్టర్ జాషువా, గోదావరి పర్యావరణ పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి బి.చిట్టిబాబు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్య పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని వద్దిపర్రు పంచాయతీ పరిధిలోని చింతలగరువు ఏరియాలో మురుగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానికులతో కలిసి గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కొద్దిపాటి వర్షానికి రోడ్డుపై మురుగు నీరు చేరి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మురుగు నీరు సమస్యపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆయన కోరారు.

గురుకుల పాఠశాలను నూతన భవనంలోకి మార్చాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఆరుగొలను గురుకుల పాఠశాలను నూతన భవనంలోకి మార్చాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆరుగొలను గురుకుల పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి అప్పలస్వామి, కెఎన్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు మెరుపుజాన్‌రాజు, పికెఎస్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మస్తాన్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రభుత్వం కొత్త భవనం నిర్మించిందన్నారు. నూతన భవనంలోకి విద్యార్థులను మార్చడానికి ఐదు నెలలుగా కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు కొత్త భవనంలోకి గురుకుల పాఠశాల మార్చుకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి దిద్దే నాగేశ్వరరావు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు యు.మురళి, పి.అనిల్, డిహెచ్‌పిఎస్ నియోజవర్గ నాయకుడు రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఫీడర్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎఇ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. మసీద్ రోడ్డు, వివేకానంద బొమ్మ సెంటర్, జాన్సిరాని హాస్పిటల్ ఏరియా, డిఎస్.చెరువు, పాతూరు, మహాలక్ష్మీనగర్, సత్యవతి నగర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'పది' ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్లీ చదవొచ్చు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు తిరిగి అదే పాఠశాలలో జాయిన్ అయ్యి, మళ్లీ అదే తరగతి చదివే అవకాశం ప్రభుత్వం కల్పించిందని మండల విద్యా శాఖాధికారి హనుమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందరు విద్యార్థులతో సమానంగా అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద ఇతర సౌకర్యాలు కలిపిస్తున్నారన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు జాయిన్ అయ్యేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులును కోరారు.

పలు ఆలయాల్లో అన్నసమారాధన

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని పలు సాయిబాబా ఆలయాల్లో గురువారం అన్న సమారాధన నిర్వహించారు. సీసలి సాయిబాబాను ఉండి మాజీ ఎమ్మెల్యే శివరామరాజు దర్శించుకున్నారు. కాళ్ల సంత పేటలో బాబా ఆలయంలో కడలి ప్రదీప్ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, ఎరుబండ రామాంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా కుమార్

ప్రజాశక్తి - పాలకొల్లు

బిజెపి పాలకొల్లు పట్టణ అధ్యక్షులు, డిఆర్‌యుసిసి సభ్యులు జక్కంపూడి కుమార్ రాష్ట్ర హోటల్ అసోసియేషన్ (ఎపిహెచ్‌ఎ) జాయింట్ సెక్రటరీగా గురువారం ఎనికయ్యారు. బాధ్యతలు స్వీకరించిన కుమార్‌కు పాలకొల్లు హోటల్ అసోసియేషన్ సభ్యులు దాశిరెడ్డి శ్రీనివాస్, కొల్లి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. కుమార్‌ను బిజెపి నియోజకవర్గ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావుతో పాటు పలువరు అభినందించారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు

ప్రజాశక్తి - ఆచంట

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు అన్నారు. స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం మండల కార్యదర్శి కేతా నాగాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో భవన నిర్మాణ కార్మికులకు ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు కాలేదన్నారు. ఇసుకపై ఆంక్షలు విధించడం వల్ల కరోనా రెండేళ్లలో భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. దీంతో అప్పులు చేసుకుంటూ కుటుంబ పోషణ చేసుకున్నారని తెలిపారు. పెండింగ్ క్లైములకు నష్టపరిహారాలు తక్షణమే చెల్లించాలని, 2019లో పెళ్లికానుక, సహజ మరణాలు, ప్రసూతి పరిహారం వెంటనే చెల్లించాలని, అర్హులైన భవన నిర్మాణ కార్మికులందరికీ వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లు అమలు చేయాలని, ప్రభుత్వం దారి మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులు ఆ బోర్డుల్లో జమ చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సానబోయిన సత్తిపండు, తానేలంక లక్ష్మీనారాయణ, పొన్నాడ ఆచార్యులు, బొలిశెట్టి సత్యనారాయణ, కొమ్ముల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సమర్థవంతంగా 'జగనన్న సురక్ష' : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చెప్పారు. జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా అర్జీదారులకు మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, రీసర్వే, పంచాయతీరాజ్, వ్యవసాయం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రశాంతితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కృష్ణవేణి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 15 లక్షల టోకెన్స్ తీసుకోగా 13 లక్షల సర్వీసు రిక్వెస్ట్ నమోదు చేసి 11 లక్షల దరఖాస్తులను ఆమోదించినట్లు తెలిపారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి ఎక్కువ శాతం రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్, మున్సిపాలిటీ, హోం శాఖల నుంచి దరఖాస్తులు వస్తున్నాయని, వాటిని ఎస్‌ఎల్‌ఎకు వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. రీసర్వే ఫేజ్-2 గ్రామాలకు సంబంధించి నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వ్యవసాయశాఖకు సంబంధించి పిఎం కిసాన్ ఇ-కెవైసి అథెంటికేషన్ ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు.

కాళ్ల : ప్రభుత్వం అందిస్తున్న అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని కాళ్ల-2, పెదఅమిరం-2 గ్రామ సచివాలయాల్లో గురువారం నిర్వహించారు. ప్రజలకు అవసరమైన అన్ని సర్టిఫికెట్లు నేరుగా ఇంటికి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు అవసరమైన సర్టిఫికెట్స్, ఇతర పత్రాలను స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల గ్రామ సర్పంచి బందా విజయ, జెడ్‌పిటిసి సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, పెదఅమిరం గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి కె.కిషోర్‌కుమార్, తహశీల్దార్ టిఎ.కృష్ణారావు, ఎంపిడిఒ జి.స్వాతి, కోపల్లె సొసైటీ అధ్యక్షులు వేగేశ్న జయరామకృష్ణంరాజు, వైసిపి నాయకులు జవ్వాది సత్యనారాయణ, బిరుదుగడ్డ రమేష్, గంట బాలు, మాదాసు అబ్బులు, షణ్ముఖ, వడ్డికాసులు, పుండరీకాంక్షుడు, కృపా వరం, కార్యదర్శులు, ఆయా శాఖాధికారులు పాల్గొన్నారు.

ఆచంట : ఆచంట సచివాలయం-3లో సర్పంచి కోట సరోజినీవెంకటేశ్వరరావు, కరుగోరుమిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి అల్లం పద్మావతి అధ్యక్షతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్, నియోజకవర్గ పరిశీలకురాలు షర్మిలారెడ్డి పాల్గొని మాట్లాడారు. అర్హులందరూ లబ్ధి పొందాలని, ఏ ఒక్కరికీ ప్రభుత్వ పథకం దూరం కాకూడదనే ఉద్దేశంతో సిఎం జగన్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రభుత్వం ఎటువంటి సంకల్పంతో ముందుకు వెళ్తుందో ప్రజలంతా గమనించాలన్నారు. ముఖ్యంగా విద్యా వైద్యానికి ముఖ్య మంత్రి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఎంఎల్‌ఎ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ స్థానిక మృత్యుంజయ సొసైటీలో కమ్మ సామాజిక తరగతి వారిని ఉద్యోగం నుంచి తీసివేస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని, వారు వయసుపై బడి ఉండటం వల్ల తొలగించాల్సి వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు, పెచ్చెట్టి సత్యనారాయణ, తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఒ జగన్నాధరావు, పంచాయతీ కార్యదర్శి నరసింహరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉండి : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎస్.వీరాస్వామినాయుడు, మండల అభివృద్ధి అధికారి అడబాల వెంకట అప్పారావు అన్నారు. మండలంలోని చిలుకూరు, పాములపర్రు గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. చిలుకూరు గ్రామంలో గ్రామ ఉపసర్పంచి రుద్రరాజు పరమేశ్వరరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అడబాల వెంకట అప్పారావు 730 మందికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. పాములపర్రు గ్రామంలో గ్రామ సర్పంచి కేశన శాంతకుమారి బలుసుల రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 799 మంది అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ అప్పారావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ వీరాస్వామినాయుడు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమాలలో పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు జావర్ హుస్సేన్, మండల విస్తరణాధికారి అందే కొండలరావు, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ మోరంపూడి మహేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 3, 14, 29 వార్డులతో పాటు భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామంలో జరిగిన సభల్లో ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2019లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రెండేళ్ల పాటు కరోనా కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడంలో సిఎం జగన్ ఎక్కడా కూడా వెనకడుగు వేయలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగానే ఇళ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. భీమవరం నియోజకవర్గంలో సుమారుగా 300 ఎకరాలను సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలుగా మంజూరు చేసినట్లు చెప్పారు. భీమవరం నియోజకవర్గంలో రూ.వందల కోట్ల ఖర్చుతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎఎంసి మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జెడ్‌పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, గూడూరి ఉమాబాల ,సర్పంచి కోళ్ల బాలకృష్ణ, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, జాతీయ బిసి సంఘాల జిల్లా అధ్యక్షులు కోడే యుగంధర్, తోట భోగయ్య, మాదిరెడ్డి శ్రీనివాస్, పైపూరి సూరిబాబు, ఎఎస్.రాజు, నల్లం రాంబాబు, అల్లూరి నాగవల్లి, చెల్లబోయిన సూర్య ప్రకాష్, భలే ఏసుబాబు పాల్గొన్నారు.

మొగల్తూరు : ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పేరుపాలెం, మొగల్తూరు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులకు ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఒ బాజీరాజు, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమని బాపూజీ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, ఉపసర్పంచి భవనం నరసింహరావు, పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలోని 11, 12 వార్డుల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం 13, 14, 15 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులకు ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి మేకా శేషుబాబు, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవిందరాజులు నాయుడు, పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు, జెసిఎస్ కన్వీనర్ మద్దాల వాసు, మద్దా చంద్రకళ, గాది ఆంజనేయులు, గుండుబోయిన నాగేశ్వరరావు, అడ్డాల నారాయణ, 15వ వార్డు ఇన్‌ఛార్జి యడ్ల దనకొండ పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని గుంపర్రులో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ అర్హులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రావూరి వెంకట రమణ బుజ్జి, వైసిపి మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, యూత్ అధ్యక్షులు స్టాలిన్, ఎంపిటిసి సభ్యులు కంభాల సత్యశ్రీ, గ్రామ అధ్యక్షులు వీర ఉమ శంకర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టంపై గ్రామసభ

ప్రజాశక్తి - ఉండి

ఉపాధి హామీ చట్టాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెదపుల్లేరు గ్రామ సర్పంచి కరణం పార్వతి వెంకటేశ్వరరావు సూచించారు. ఉపాధి హామీ చట్టంపై గ్రామసభను పెదపుల్లేరు గ్రామ సర్పంచి కరణం పార్వతి వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీకి వంద రోజుల పని దినాన్ని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ నల్లా లావణ్యకు సూచించారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్ ఒమేగా రాజు మాట్లాడుతూ పెదపుల్లేరు గ్రామంలో ఒకటో తేదీ ఏప్రిల్ 2022 నుంచి 31వ తేదీ మార్చి 2023 వరకు పెదపుల్లేరు గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై తనిఖీని ఈ నెల రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకు నిర్వహించినట్లు తెలిపారు. సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై గ్రామసభను నిర్వహించినట్లు చెప్పారు. గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ లావణ్య సక్రమ రీతిలో రికార్డులను అప్‌డేట్ చేశారన్నారు. గ్రామంలోని ఉపాధి హామీ పనులకు రూ.22,95,556 ఖర్చు చేసినట్లు, ఈ మొత్తం ఉపాధి కూలీలకు వెళ్లినట్లు తెలిపారు. గ్రామంలో 485 జాబ్ కార్డులు ఉండగా 319 మంది ఉపాధి హామీ చట్టాన్ని వినియోగించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ పాలకవర్గ సభ్యులు నల్లా సత్యనారాయణ, గ్రామపం చాయతీ కార్యదర్శి శివాజీ, గ్రామ రెవెన్యూ అధికారి ఎస్. దాసు, సచివాలయ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. 308/2016

Between:
Association for Promoting Spirtual & Socio Economic Activities ***...Plaintiff***
AND
Ganta Venkata Ratnam (died) and others ***...Defendants***
R-9: Ganta Karthikeya, S/o. late Venkataratnam, HIndu, aged 28 years, Employee in P.H.C., Sajjapuram, Tanuku, West Godavari District. ***...9th Defendant***

పై నెంబరు దావాలో 9వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 19-7-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
06-7-23 అడ్వకేట్లు, రాజమండ్రి

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - పాలకొల్లు

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సభ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యడ్ల శివాజీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. నరసాపురం-నిడదవోలు రోడ్డులోని జాతీయ నాయకుల విగ్రహాల వద్ద ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోనం వెంకట్రావు, పిసిసి సభ్యులు షేక్ మహబూబా జానీ, కొలుకులూరి అర్జున్‌రావు, బెన్నిపాల్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆచంట : స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దళిత వర్గాలకు మార్గదర్శి అని ఆచంట మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ కొనియాడారు. కొడమంచిలి అరుంధతిపేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుంకర సీతారామ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం అనంతరం దళిత పీడిత వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన ఏకైక నేత జగ్జీవన్‌రామ్ అని తెలిపారు. ఆయన ఆశయాల సాధన కోసం యువత ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు కొండేటి రమేష్, అకుమర్తి రాంబాబు, కొండేటి లక్ష్మి, కొండేటి సత్యనారాయణ, బొరుసు రాంబాబు, కొండేటి చిరంజీవి, జక్కంశెట్టి రమణ, లంక ఏసు పాల్గొన్నారు.

యలమంచిలి : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం గురువారం మండలంలోని చించినాడ అరుంధతి పేటలో నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఐద్వా నాయకురాలు ముస్కుడి జయశ్రీ, ప్రజానాట్యమండలి కళాకారుడు తెన్నేటి వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు పల్లేరు వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కానేటి బాలరాజు, ముమ్మిడివరపు ఆంజనేయులు, శెట్టిమి బాబురావు, ముస్కుడి రాజు పాల్గొన్నారు.

పాలకొల్లు : జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్ వద్ద ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పెచ్చెట్టి బాబు, కర్నేన గౌరు నాయుడు, జివి, పీతల శ్రీను పాల్గొన్నారు.

సంక్రమిత వ్యాధుల పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి - ఉండి

పశుపక్షాదుల వల్ల సంక్రమించే వ్యాధుల నివారణ కోసం కృషి చేయాలని ఉండి మండల పరిషత్ అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు (హరిబాబు) కోరారు. ఉండిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ సంక్రమిత వ్యాధుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని స్థానిక పశు వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు గ్రామ సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి హరిబాబు మాట్లాడుతూ మనుషుల వల్ల పశువులకు, పశువుల వల్ల మనుషులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ మాట్లాడుతూ పశువులకు చక్కటి వైద్య సేవలు అందుతున్నాయన్నారు. సహాయ సంచాలకులు డాక్టర్ జనార్దన్‌రావు మాట్లాడుతూ పశువుల వల్ల వచ్చే వ్యాధుల గురించి విపులంగా చెప్పారు. ఎంపిటిసి సభ్యులు వీరమల్లు సత్యవతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పెంపుడు జంతువులకు ర్యాబిస్ టీకాలను వేయించాలని సూచించారు. అనంతరం పశు వైద్యాధికారి డాక్టర్ టి.హేమ మాట్లాడారు. పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పోడూరు : జంతువుల నుంచి మనుషులకరు సంభవించే జునోసిస్ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జులై ఆరో తేదీన జునోసిస్ డే నిర్వహించనున్నట్లు డాక్టర్ మాధురి తెలిపారు. గురువారం పండితవిల్లూరు పశువైద్య శాల వద్ద కుక్కలకు ఉచిత ర్యాబిస్ వ్యాధి నిరోధక టీకాలు డాక్టర్ మాధురి ఆధ్వర్యంలో వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు ఈ టీకాలు వేయించి జునోసిస్ వ్యాధులను నివారించచ్చని తెలిపారు. గురువారం పండితవిల్లూరు పశువైద్యశాల వద్ద 20 కుక్కలకు ఉచిత టీకాలు వేశారు. పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు : జూనోసిస్ వ్యాధుల పట్ల అవగా హన కలిగి ఉండాలని పాలకొల్లు పశువైద్య శాఖాధికారి డాక్టర్ మల్లేశ్వరరావు చెప్పారు. ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పాలకొల్లు పశువైద్య శాఖ కార్యాలయంలో కుక్కలకు యాంటి ర్యాబిస్ టీకాలు లయన్స్ క్లబ్ సహకారం తో వేశారు. జూనోసిస్ వ్యాధుల పట్ల అవగాహన ఉండా లని కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్.అన్నపూర్ణ, జోనల్ ఛైర్మన్ ముచ్చర్ల సత్యనారాయణ, కార్యదర్శి నారాయ ణరావు, కోశాధికారి దోను ప్రసాద్, పేర్ల రాము, జయంత్, కామేశ్వరరావు, శ్రీనివాస్, విష్ణు, ఆర్.శ్రీరామచంద్రమూర్తి, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge, Nuzvid
I.A. No. 5/2022 in O.S. No. 1/2022

Between:
Palagani Kondala Rao ***...Petitioner/ Plaintiff***
Vs
1. Konakala Krishnaiah, S/o. Ramaiah, Hindu, aged about 65 years, agriculturist and properties, Mittagudem Village, presently residing at Annavaram Village, Nuzvid Mandal, Eluru District.
2. Konakala Raja, S/o. Krishnaiah, S/o. Ramaiah, Hindu, aged about 31 years, Agriculturist and Properties, Mittagudem Village, presently residing at Annavaram Village, Nuzvid Mandal, Eluru District.
...Defendant/ Respondent-2

NOTICE

Please take notice that the above said matter is posted to **01-08-2023 at 10.30 hours** before the Hon'ble Court for the appearance of above-named Respondent No.2 either in person or through their counsel to submit answer to the claim of plaintiff. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

K.V.K.VIKRAM KUMAR
Advocate for the Plaintiffs/s
Nuzvid, Cell: 9908020999

In the Court of the Principal Junior Civil Judge, Nuzvid
O.S. No. 158/2021

Between:
State Bank of India, Nuzvid Town Branch, Rep. by its Branch Manager/ Principal Officer ***...Plaintiff***
Vs
1. Putla Sowmya, S/o. Premkumar, Hindu, aged 27 years, Properties and resident of D.No. 6-70, Main Road, Edara Post, Agiripalli (Md), Krishna Dist (New Eluru District).
2. Putla Santhosh Prem Kumar, S/o. Eliah, Hindu, aged 56 years, Properties and resident of D.No. 6-70, Main Road, Edara Village, Agiripalli Mandal, Krishna District (New Eluru District). ***...Defendants***

NOTICE

Please take notice that the above said matter is posted to **03-08-2023 at 10.30 hours** before the Hon'ble Court for the appearance of above-named defendants either in person or through their counsel to submit answer to the claim of plaintiff. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

K.V.K.VIKRAM KUMAR
Advocate for the Plaintiffs/s
Nuzvid, Cell: 9908020999

In the Court of the Principal Junior Civil Judge, Nuzvid
O.S. No. 1/2022

Between:
Palagani Kondala Rao ***...Plaintiff***
Vs
1. Konakala Krishnaiah, S/o. Ramaiah, Hindu, aged about 65 years, agriculturist and properties, Mittagudem Village, presently residing at Annavaram Village, Nuzvid Mandal, Eluru District.
2. Konakala Raja, S/o. Krishnaiah, S/o. Ramaiah, Hindu, aged about 31 years, Agriculturist and Properties, Mittagudem Village, presently residing at Annavaram Village, Nuzvid Mandal, Eluru District.
...Defendant-2

NOTICE

Please take notice that the above said matter is posted to **01-08-2023 at 10.30 hours** before the Hon'ble Court for the appearance of above-named Defendant No.2 either in person or through their counsel to submit answer to the claim of plaintiff. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

K.V.K.VIKRAM KUMAR
Advocate for the Plaintiffs/s
Nuzvid, Cell: 9908020999

In The Court Of The 3rd Addl. District Judge :: Bhimavaram
I.A.No. 1/2023 in O.S.No. 1/2013

Between:
Prayaga Subrahmanya Prabhakara Chiranjeevi Rao ***...Petitioner /Plaintiff***
AND
The Bhimavaram Municipal Council, Rep. by its Chairman, Bhimavaram Municipality, Bhimavaram and Others. ***...Respondents***
12th Respondent:
Gunduboyina Murali Krishna, Foisted Son Of Gunduboyina Vanumulu, D.No. 14-7-10/4, Sree Lakshmi Narasimha Street, (Mini Shiridi Sai Baba Temple Street), 26th Ward, Gunupudi, Bhimavaram-534201 (Proposed Party) (Proposed L.R. of Deceased 4th Defendant)

పై నెంబరు ఎల్.ఆర్.పిటీషనులో 12వ రెస్పాండెంటు అయిన మీకు ఈ నెంబరు పిటీషనరు ఎల్.ఆర్.నోటీసు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను జారీ చేయించినప్పటికీ 12వ రెస్పాండెంటు సదరు నోటీసులు తీసుకోకుండా తప్పించుకొనుచున్నారు. 12వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం పై నెంబరు పిటీషనును **ది.27-07-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. 12వ రెస్పాండెంటు అయిన మీరు సదరు వాయిదా తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకోవలెను.** లేని ఎడల కోర్టు వారు సదరు వాయిదా తేదీని సదరు పిటీషనును మీ పరోక్షమందు తీర్మానించడమగును.

K.V.SURYANARAYANA
Advocate, Sarrajuvari Street,
Bhimavaram-534201, A.P.
Cell: 98494 04488

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: ప॥గో॥జిల్లా :: ఏలూరు
ఇ.పి.నెం. 13/2021
ఇన్
ఓ.ఎస్.నెం. 352/2017

బిట్వీన్:
తోట నాగవెంకట సురేష్ నాయుడు ***...డి. హెచ్. ఆర్***
అండ్
వెన్నవల్లి పద్మ మరియు ఒకరు ***...జె. డి. ఆర్స్***

పై నెంబరు ఇ.పి.గ్రంథములో డిక్రీ బాకీ రాబట్టుటకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు నిర్ణయించినారు. వేలం తేదీ **ది.21-08-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుపబడును.** కాబట్టి వేలంలో పాల్గొనవల్సిన వారు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

ప॥గో॥జిల్లా, పెద్దవేగి మండలం, రామశింగవరం విలేజ్ మరియు పంచాయితీ పరిధిలోని జిరాయితీ మెరక ఆర్.యస్.నెం. 170/3రులో య.2-92ట్లులలో మధ్యన య.0-06 సెంట్లు అనగా చ॥గ॥ 290.4.0లు స్థలం ఇందుల ఆర్.సి.సి. డాబా బిల్డింగునకు హద్దులు: ***తూర్పు:*** 4 గజముల వెడల్పు గల దారి. ***దక్షిణం:*** కొమ్మిలి రాంబాబు గారు క్రయము పొందిన భూమి. ***పడమర:*** తమ్మిశెట్టి శ్రీనివాస్ గారి భూమి. ***ఉత్తరం:*** అడపా రాంబాబు గారు క్రయము పొందిన భూమి.

ఈ హద్దుల మధ్య య.0-06 సెంట్లు భూమికి సరియగు చ॥గ॥ 290.4.0లు స్థలం యందుల ఆర్.సి.సి.డాబా బిల్డింగు యావత్తు ఈజుమెంటు హక్కులతో సహా.

డి. హెచ్. ఆర్. విలువ : రూ.08,00,000/-
అమీనా విలువ : రూ.14,11,240/-
వేలం తేదీ : ది.21-08-2023

మాగంటి లక్ష్మణ్ కుమార్
కె.వి.ఎస్.సోమయాజి
అడ్వకేట్స్, ఏలూరు.
సెల్: 98852 79889